సీసీ కెమెరాలతో నేరాలను అరికట్టవచ్చు : ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

పాపన్నపేట, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: ప్రతి గ్రామంలోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే నేరాలు అదుపులో ఉండటం తద్యమని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని అన్నారు. గురువారం పాపన్నపేట పోలీసు ఠాణాను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పోలీసు ఠాణాలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా 10 మంది ఎస్ఐలతో పాటు ముగ్గురు సిఐలు విధుల్లో చేరినట్లు పేర్కొన్నారు. సమాజిక మాధ్యమాల్లో పంపే సందేశాల విషయాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవా లని, ఒకిరికి రెచ్చగొట్టేలా సందేశాలు ఉండకుండా చూసుకోవాలి హెచ్చరించారు.ఎస్ఐ మహిపాల్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న ప్రియదర్శిని

అవినీతి నిరోధక శాఖ వలలో డీఎంహెచ్‌వో సీనియర్ అసిస్టెంట్

మెదక్ రూరల్, సెప్టెంబర్21 ప్రభాతవార్త: అవినీతి నిరోధక శాఖ వలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ ఫాహిం పాషా లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో పనిచేస్తు న్న సీనియర్ అసిస్టెంట్ ఫాహిం ఫాషా ఒక ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం వద్ద లంచం తీసుకుంటూ మెదక్‌లోని ఒక హోటల్ వద్ద ఏసీబీ అధికారులకు చిక్కాడు. నిజామాబాద్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఈ దాడి జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సర్వేనంబర్ 705లో సర్వే చేస్తున్న అధికారులు

నెరవేరనున్న నిరుపేదల సొంతింటి కల

**గుమ్మడిదల, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త ఃఃః

ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకే

-జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నర్సింహరెడ్డి

ప్రజలతో మాట్లాడుతున్న వికారాబాద్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పి.నర్సింహరెడ్డి

కోట్‌పల్లి,సెప్టెంబరు 21,ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీకే ప్రజల మద్దతు పెరుగుతుందని వికారాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి.నర్సింహ రెడ్డి అన్నారు.గురువారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని బీరోల్ గ్రామంలో యూత్ జోడో బూత్ జోడో డోర్‌టూ డోరు కార్యక్రమం నిర్వహించారు.హైదరాబాద్, వరంగల్ యూత్ డిక్లరేషన్, రైతు డిక్లరేషన్‌పై కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. కాంగ్రెస్ అధినేత్రి ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీంలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతు భరోసా ద్వారా ఎకరాకు రూ.15 వేల పెట్టుబడి ఆర్థిక సాయం వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఆర్థిక సాయం అందివ్వడం జరుగుతుందన్నారు.కుటుంబంలో మహిళకు నెలకు రూ.2500, ఇవ్వడం జరుగుతుందని అలాగే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఇంటి గ్యాస్‌కు రూ.500, వందలకే ఇవ్వడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పథకాలు ఆరు సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజల్లో ఎంతో భరోసా కల్గిందన్నారు. ఏక కాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌నాయక్, మండల యూత్ అధ్యక్షులు అశోక్, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ శేఖర్‌రెడ్డి, సోషల్ మీడియా అనంద్, అనిల్, బీరెల్లీ గ్రామ అధ్యక్షులు ఖాజా, తలారి రాజు, శ్రీను, నర్సిములు, గ్రామ యూత్ అధ్యక్షులు సుధాకర్ నరేందర్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ

నాగసాన్‌పల్లి గ్రామంలో మాజీ సర్పంచు మల్లారెడ్డిని పరామర్శించిన వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

కోట్‌పల్లి,సెప్టెంబరు 21,ప్రభాతవార్త :

కోట్‌పల్లి మండల పరిధిలోని నాగసాన్‌పల్లి గ్రామంలో మాజీ గ్రామ సర్పంచు మల్లారెడ్డి గారి తండ్రి సంగారెడ్డి ఇటీవల కాలంలో అయన మరణించడంతో గురువారం నాడు వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు అనంద్ వెళ్ళి మల్లారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగఢ సానుభూతిని తెలియజేశారు. అయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యం

-క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తాం

-మండల బీసీ సెల్ అధ్యక్షుడు బుద్దారం వెంకటయ్య

బుద్దారంలో కాంగ్రెస్ నూతన కమిటి అధ్యక్ష, కార్యదర్శులు

పెద్దేముల్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:

సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని మండల బీసీ సెల్ అధ్యక్షులు బుద్దారం వెంకటయ్య అన్నారు. గురువారం పెద్దేముల్ మండలం బుద్దారంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామకమిటి అధ్యక్ష, కార్యదర్శులను ఎంపిక చేశారు. బుద్దారం గ్రామ కమిటి అధ్యక్షుడిగా పట్లోల్ల శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు తలారి గోపాల్, కార్యదర్శి వడ్ల రాములు, కోశాధికారి కడిచెర్ల రవిందర్‌రెడ్డి, ట్రేజరర్ మంతటి అంజిలప్ప, సభ్యులుగా పి.శ్రీనివాస్ రెడ్డి, బ్యాగరి వెంకటయ్య, హరిజన్ ప్రవీన్‌కుమార్, అల్లాపురం కిష్టప్ప, గిరిజాపూర్ కిష్టప్ప, హరిజన్ అంతప్ప,లింగంపల్లి వెంకటయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బీసీ సెల్ అధ్యక్షులు వెంకటయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్ళి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషిచేస్తానని అన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధించి రాష్ట్రంలో అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కలిసి కట్టుగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బుద్దారం సర్పంచ్ లక్ష్మి, మండల కోఆప్షన్ సభ్యులు నసీర్, తట్టెపల్లి యంపిటిసి శంకర్, సీనియర్ నాయకులు డివై నర్సిములు, ఆనందచారీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రత పాటించాలి

-సర్పంచ్ సౌమ్య వెంకట్‌రాంరెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి

కుల్కచర్ల సెప్టెంబర్21,ప్రభాతవార్త :

గ్రామంలోని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రత పాటించాలని సర్పంచ్ సౌమ్య వెంకట్‌రాంరెడ్డి పంచాయతి కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.గురువా వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్) ఆద్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులచే అవగాహన ర్యాలి నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణంలో వచ్చే మార్పుల దృష్ట్యా అనారోగ్యాల పాలు కాకుండా స్వీయ పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రపరు,ఉకోవాలని సూచించారు.మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉందని కొన్ని నియమాలు పాటించడం వల్ల ఎప్పుడూ ఆరోగ్యవంతులుగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు శ్రీనివాప్, ఉపాధ్యాయులు,చీమ మహేష్,హన్మయ్య,రజిత,లక్ష్మణ్,సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై అవగాహన ర్యాలి నిర్వహిస్తున్న సర్పంచ్ సౌమ్య వెంకట్‌రాంరెడ్డి,పంచాయతి కార్యదర్శి

సిఎం కెసిఆర్ దత్తత గ్రామాల్లో అర్హులకు అందని గృహలక్ష్మి పథకం

-మూడుచింతలపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్, బిజెపి నాయకుల,దరఖాస్తుదారుల ఆందోళన

-అర్హుల ఎంపికలో అవతవకలపై పలు ఆరోపణలు

-దరఖాస్తులు ఇవ్వండి విచారణ జరిపి పంపిస్తాం : తహసీల్దార్

మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద కాంగ్రెస్, బిజెపి నాయకులు, ధరఖాస్తుదారులు చేసుకున్న మహిళలు పలువురు ధర్నా చేసి ఆందోళన వ్యక్తం చేస్తున్న దృశ్యం

శామీర్‌పేట, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :

సిఎం కెసిఆర్ దత్తత గ్రామాల్లో గృహలక్ష్మి పథకం అర్హులకు అందకుండ పోతుందని, ఇళ్లు, ఆస్తులు, అంతస్థులు ఉన్న వారికి గృహలక్ష్మి పథకంను కట్టబెడుతున్నారని అవతవకలు జరుగుతున్నట్లు, సమగ్ర విచారణ జరిపి అర్హులైన పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్, బిజెపి నాయకులు, పలువురు మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్, బిజెపి నాయకులు, గృహలక్ష్మి పథకం కోసం ధరఖాస్తులు చేసుకున్న మహిళలు పాల్గొని ధర్నా చేసి కార్యాలయం ముందు బైఠాయించి నిరసనలు తెలియజేశారు. ఈ సందర్భంగ మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, బిజెపి సీనియర్ నాయకులు కె.సుధాకర్‌నాయక్, గ్రామాల నాయకులు పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ అర్హులైన వారికి న్యాయం చేయాలని, ధరఖాస్తులు చేసుకున్న పేదలను ఆదుకోవాలని, అర్హులను ఎంపిక చేయకుండ అనర్హులను ఎంపిక చేశారని, విచారణ సక్రమంగ జరపకుండానే గృహ లక్ష్మి పథకం కింద ఆర్థిక సహాయంను మంజూరు చేశారని విమర్శించారు. ఇంటి పన్ను చెల్లిస్తేనే గృహలక్ష్మి పథకం కింద 3లక్షల రూపాయలు మంజూరు అవుతుందని గ్రామపంచాయతీ వారు చెప్పటంతో మూడుచింతలపల్లి గ్రామపంచాయతీలో పలువురు పేదలు సుమారు రూ.500నుంచి 3వేల రూపాయల పైగా పలువురు ఇంటి పన్నులు చెల్లించినప్పటికీ గృహలక్ష్మి పథకం కింద ఆర్థిక సహాయం మంజూరు కాలేదని, అసలే పేదలుగ ఉన్న తమను ఆర్థికంగ ఇబ్బందులకు గురిచేశారని అన్యాయం చేశారని, ఇరుకుగ ఉన్న ఇళ్లు కూడ బాగులేవని, పేదలను పక్కన బెట్టి ఆర్థికంగ ఉన్న ధనవంతులకు కూడ గృహలక్ష్మి పథకంను మంజూరు చేశారని, సమగ్ర విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని వారు పేర్కొన్నారు. విచారణ జరిపిన వారిపై తగు చర్యలు తీసుకుని ధరఖాస్తులు చేసుకున్న వారివి పరిశీలించి అసలైన అర్హులను ఎంపిక చేయాలని వారు తహసీల్దార్ వాణిరెడ్డిని కోరారు. సిఎం కెసిఆర్ దత్తత గ్రామాలుగ ఉన్న మూడుచింతలపల్లి, కేశవరం, లక్ష్మాపూర్ గ్రామాల్లో, మరి కొన్ని గ్రామాల్లో సైతం చాలా మంది అర్హులకు గృహలక్ష్మి పథకం అందలేదని, విచారణ సక్రమంగ జరగలేదని ఇదీ ఎంత వరకు సబబు అని అన్నారు. తాము గ్రామపం చాయతీ వారికి ధరఖాస్తులు అందజేశామని, అధికారులు ఇళ్ల వద్దకు విచారణకు కూడ వచ్చినట్లు ఇళ్లను శిథిలావస్థ లో ఉన్న వాటిని, ఖాళీ స్థలంను పరిశీలించి వెళ్లినా తమకు గృహలక్ష్మి మంజూరు కాలేదని పలువురు మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. పైగా సిఎం కెసిఆర్ దత్తత గ్రామాలుగ ఉన్న మూడుచింత లపల్లి, కేశవరం, లక్ష్మాపూర్ గ్రామాల్లో గృహలక్ష్మి పథకం కింద పేదలకు అర్హులుగ ఉన్న వారికి అందకుండ, అధికార పార్టీ వారికి, ఆస్తులు,అంతస్థులు ఉన్నవారికి గృహలక్ష్మి పథకాల కింద ఆర్థిక సహాయంను మంజూరు చేయటం దారుణమని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం కింద ధరఖాస్తులు చేసుకున్న పేదలుగ ఉన్న వారిని అర్హులను ఎంపిక చేయకుండ గృహలక్ష్మి పథకంను పక్కదారి పట్టిస్తున్నారని వారు విమర్శించారు. తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్నట్లు సమాచారం అందుకున్న శామీర్‌పేట పోలీసులు వచ్చి తహసీల్దార్ కార్యాలయం ముందు డోర్‌కు ముందే ధర్నాను చేయ వద్దని, పక్కనే చేసుకోవాలని సమస్యను తహసీల్దార్‌కు నాయకులు వెళ్లి వివరిస్తే బాగుంటుందని అన్నారు. సమస్యను పోలీసులకు తెలుపటంతో పోలీసులు తహసీ ల్దార్‌కు వివరించటంతో దీనికి తహసీల్దార్ వాణిరెడ్డి ధర్నా చేస్తున్న వారి వద్దకు వచ్చి సమస్యను విన్నారు. దీనికి తహసీల్దార్ వాణిరెడ్డి స్పందించి మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో, కలెక్టరేట్‌లో ధరఖాస్తులు చేసుకున్న వారి ధరఖాస్తులను బిల్‌కలెక్టర్లతో విచారణ చేయించామని, రెవెన్యూ సిబ్బంది సూపర్‌వైజింగ్ చేశారని అన్నారు. గ్రామపంచాయతీల్లో చేసుకున్న వారి ధరఖాస్తులు తనకు రాలేదని, ఇంటి పన్నులు చెల్లించాలని తాము చెప్పలేదని తనకు సంబంధం లేదని ఆమె అన్నారు. అర్హులుగ ఉన్న వారు పేదలు మళ్లీ ధరఖాస్తులు చేసుకో వాలని, తమ పేర్లను రాయించాలని సిబ్బందితో కౌంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తహసీల్దార్ వాణిరెడ్డి పేర్కొనటంతో పేర్లు పలువురు మళ్లీ రాయించారు. అర్హులైన వారికి న్యాయం చేయాలని వారు కోరటం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, బిజెపి సీనియర్ నాయకులు కె.సుధాకర్ నాయక్, ఎంపిపల్లి ఉపసర్పంచు వెంకటరమణరెడ్డి, వార్డుసభ్యులు వార్డుసభ్యులు తూము వేణుగోపాల్‌రావు,రాజేంద్రప్రసాద్,యాదిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పి.బాలనర్సింహ్మ, జెర్రిపోతుల నర్సింలు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిపల్లి మండల తహసీల్దార్ వాణిరెడ్డి ఆఫీస్ నుంచి బయటకు వచ్చి ధర్నా చేస్తున్న నాయకుల, మహిళల సమస్యను వింటున్న

బీఎస్పీ కల్వకుర్తి అభ్యర్థిగా వైవిగౌడ్?

-30న పార్టీలో చేరికకు సర్వం సిద్ధం

-ఆర్ఎస్పీ సమక్షంలో జాయినింగ్

-మారనున్న రాజకీయ సమీకరణలు

మాడ్గుల,సెప్టెంబర్21,ప్రభాతవార్త:-

కల్వకుర్తి బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తెలంగాణ పంచాయితీరాజ్ రాష్ట్ర కార్యదర్శి,లైన్స్‌క్లబ్ ఆఫ్ ఆమన్‌గల్లు అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ ప్రకటించనున్నట్లు తెలుస్తుంది.ఈ నెల 30న వెంకటేశ్వర్లుగౌడ్ బహుజన సమాజ్ పార్టీలో చేరిన రోజునే ఆయన అభ్యర్థిగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.ఆయన ఇప్పటికే ఆ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి సమావేశం నిర్వహించినట్లు సమాచారం.ఈ నెల 30న ఆమన్‌గల్లులో సమావేశం నిర్వహించి పార్టీలో చేరుతున్నట్లు తెలుస్తుంది.చేరికకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ సమీక్షంలో జాయింగ్ ఉన్నట్లు సమాచారం.అయితే వెంకటేశ్వర్లుగౌడ్ కల్వకుర్తి నియోజక వర్గంలో దశబ్దాలకాలంగా కాంగ్రెస్ పార్టీలో పని చేశారు .మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి ప్రియశిష్యుడిగా గుర్తింపు ఉంది.1995లో మాడ్గుల జడ్పీటిసి అభ్యర్థిగా ఇప్పటి కల్వకుర్తి శాసన సభ్యులు జైపాల్ యాదవ్ మద్దతుగా జైపాల్‌రెడ్డి సూచన మేరకు పోటి నుండి తప్పుకున్నారు.తదనంతరం జరిగిన సర్పంచ్ ఎన్నికలలో తన సోంత గ్రామంలో తన భార్య స్వరూపను సర్పంచ్‌గా గెలుపొందారు.ఆయన రెండు సార్లు గెలుపొంది 15 సంవత్సరాలు గ్రామనికి సేవలు అందించారు.చాలా కాలంగా కాంగ్రెస్ పార్టీలో పని చేశారు. ఆమన్‌గల్లు బ్లాక్ కాంగ్రెస్, మాడ్గుల మండల అధ్యక్షులుగా పని చేశారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ గాలీ వీస్తున్న,కల్వకుర్తి శాసన సభ్యులుగా జైపాల్‌యాదవ్ సమయంలోను ఆయన అధ్యక్షులు ఉన్నప్పుడే మాడ్గుల మండలంలో జడ్పీటీసీ,ఎంపీపీ పీట్టాలు దక్కిచుకున్నారు.దీంతో ఆయనకు మండలంలో బడుగు,బలహీన వర్గలలో మంచి పట్టున నాయకుడిగా గుర్తింపు ఉంది.మండలంలో యువత ఇప్పటికే బహుజన సమాజ్ పార్టీ వైపు చూస్తున్న తరుణంలో బలమైన నాయకుడు వెంకటేశ్వర్లగౌడ్ రావడంలో రాజకీయ సమీకరణలు మారి కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బనని రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు.

అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు తెలిపిన బీసీ మహిళా సంఘం

అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు తెలిపిన బీసీ మహిళా సంఘం నేతలు

తాండూరు, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:

గత పదిరోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల సమ్మెకు తాండూరు బీసీ మహిళా సంఘం మద్దతు తెలిపింది. రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి సయ్యద్ షుకూర్‌తో పాటు బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలు జ్యోతి, ఉపాధ్యక్షురాలు అనిత, కార్యదర్శి విజయలక్ష్మి తదితరులు తాండూరు మండల పరిషత్ కార్యాలయంలో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు గురువారం మద్దతు తెలిపారు. సమ్మెలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడోద్దని, వారికి బీసీ సంఘం సంపూర్ణమద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యరకమంలో సీఐటీయూ నాయకులు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

అన్నోజిగూడలో అన్నదాన కార్యక్రమానికి హాజరైన చైర్మన్

అన్నోజిగూడలో శివ యూత్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:

పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ లక్ష్మీనర్సింహ కాలనీలో శివ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద గురువారం జరిగిన అన్నదాన కార్యక్రమంలో చైర్మన్ బి. కొండల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంటు బాలేశ్, నాయకులు బి. రాజేశ్వర్ రెడ్డి, కేఎం. రెడ్డి, జితేందర్ నాయక్, శివ యూత్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మణ్ యాదవ్, సూర్య, సాయి, రవీందర్, గోపాల కృష్ణ, విఘ్నేశ్, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడి వద్ద చిన్నారులకు క్విజ్ పోటీలు

క్విజ్ పోటీల్లో పాల్గొన్న చిన్నారులు

తాండూరు టౌన్ సెప్టెంబర్21,ప్రభాతవార్త :

తాండూరు పట్టణంలో చింతామణి గణేష్ ,భగత్ సింగ్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద చిన్నారులకు క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలో విజేతలుగా నిలిచిన చిన్నారులకు భగత్ సింగ్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...హైందవ సంస్కృతిపై ధర్మ పట్ల,దేశం పట్ల అవగాహన కల్పించే మన హిందూ చిన్నారులకు క్విజ్ పోటీలను నిర్వహించామని తెలిపారు.

మన్సన్‌పల్లిలో డబుల్ బెడ్ రూం ఇండ్లు పంపిణీ

మహేశ్వరం, సెప్టెంబర్ 21, (ప్రభాతవార్త) :

మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మన్సన్‌పల్లిలో డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ, కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి హాజరయ్యారు. జడ్పీ ఛైర్ పర్సన్ అనితరెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, దయనంద్ గుప్త, యోగ్గే మల్లేషం, కలెక్టర్ హరీష్‌లతో కలిసి లక్కీ డ్రా ద్వారా డబుల్ బెడ్ రూంలు పొందిన వారికి సంబంధిత పత్రాలు, తాళాలను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. లక్ష డబుల్ బెడ్ రూం ఇండ్లను 9700 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించామని అన్నారు. ఎవరికి ఒక్క రూపాయి లంచం ఇవ్వకుండా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా లబ్ధిదారులకు ఉచితంగా అత్యంత పారదర్శకంగా ఎంపిక చేశామన్నారు. మానవ రహితంగా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా పూర్తి పారదర్శకంగా గూడు లేని పేదలను పక్కాగా గుర్తించి డ్రాకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రతి పక్షాలు వారు పాలిస్తున్న రాష్ట్రాల్లో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టకున్న, దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలుస్తుండటంతో ఉనికి కోల్పోతున్నామని, ప్రజల్లో అపోహాలు సృష్టిస్తున్నారని మంత్రి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నట్లు, అదేవిధంగా జాగా ఉన్న వారికి ఇళ్లు కట్టుకోవడానికి 3 లక్షలు గృహ లక్ష్మీ పథకం కింద మంజూరు చేస్తామన్నారు. పని చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, కేసీఆర్ వెన్నంటే ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం బీఆర్ఎస్ సీ సెల్ అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్, మన్సాన్‌పల్లి సర్పంచి అరుణరమేష్, ఉప సర్పంచి నర్సింహ్మాయాదవ్, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు సునితా అధ్యానాయక్, తుక్కుగూడ వైస్ చైర్మన్ భవానీ వెంకట్‌రెడ్డి, మహేశ్వరం సింగిల్ విండో చైర్మన్ పాండు యాదవ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రాజు నాయక్, మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్.ఆనందం, బీఆర్ఎస్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, ఈశ్వర్ నాయక్, సీతారాంనాయక్, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందజేస్తున్న మంత్రి, తదితరులు

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న నాయకులు

రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 21, (ప్రభాతవార్త) :

ప్రస్తుత ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించి చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నారేందర్ మాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. గురువారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద టీఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. గత 29 ఏళ్లుగా జరుగుతున్న వర్గీకరణ పోరాటాన్ని మోడీ గుర్తించాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగితే మాదిగ, ఉప కులాలకు జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు అందుతాయని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచార సభల్లో ఎస్సీ వర్గీకరణ చేపడతామని ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాక మోహం చాటేస్తున్నాయని మండిపడ్డారు. గత ఎన్నికల సందర్భంగా నరేంద్రమోడీ 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి నేటికి అమలు చేయలేదని విమర్శించారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని దీనికి గాను అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీక్షకు మద్దతు తెలిపిన వారిలో తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శి సుక్క ఆశోక్ మాదిగ, రాష్ట్ర కోశాధికారి మాంకాల శ్రీనివాస్ మాదిగ, రాష్ట్ర నాయకులు మచ్చ రమేష్ మాదిగ, వేర్పుల మహేష్ మాదిగ, మిర్యాల బాలకృష్ణ మాదిగ, వేర్పుల మహేందర్ మాదిగ, ముతేష్ మాదిగ,సారయ్య మాదిగ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు రూ.26 వేలు జీతం ఇవ్వాలి

-11వ రోజుకు చేరిన సమ్మె..మానవహారంతో నిరసన

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:

అంగన్‌వాడీ టీచర్ల డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఘట్‌కేసర్ మండల కార్యాలయం ముందు చేపట్టిన నిరవధికసమ్మె గురువారంతో 11వ రోజులకు చేరుకుంది. అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సంయుక్త కార్యాచరణ కమిటీ అధ్యక్షురాలు సుచిత్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా మానవహారం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, టీపీసీసీ మాజీ కార్యర్శి కట్టా జనార్ద న్‌రెడ్డి, నాయకులు వచ్చి సమ్మె చేస్తున్న అంగన్‌వాటీ టీచర్లకు సంఘీభావం తెలిపి దీక్షలో కూర్చున్నారు. మానవహారంలో పాల్గొన్న ఎంపిపి మాట్లాడుతూ మంత్రి మల్లారె డ్డి అంగన్‌వాడీల సమస్యలను పట్టించుకోవడం లేదని అధికారులు మాత్రం వారికి అదనంగా ఎన్నికల విధులు అప్పగిస్తున్నారని విమరి ్శంచారు. అంగన్‌వాటీ టీచర్లు ఏళ్ల తరబడి పిల్లలు, గర్భిణీలకు సేవలందిస్తున్నారని కనీసం వారికి ఉద్యోగ భద్రత లేదని, ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యం కూడా లేదన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు ఏనుగు మచ్చేందర్‌రెడ్డి, బసవ రాజుగౌడ్, రావుల శ్రీకాంత్, శివకుమార్‌నాయక్, గుండె నరేశ్, అనిల్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ మండల కార్యాలయం ముందు అంగన్‌వాడీ టీచర్లు నిర్వహించిన మానవహారంలో పాల్గొన్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

ప్రమాదాలపై ట్రాఫిక్ ఏసీపీ ఆరా

ఆమనగల్లు, సెప్టెంబర్21, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణంలోని సూర్యలక్ష్మి కాటన్ మిల్లు వద్ద జరుగుతున్న ప్రమాదాలపై ట్రాఫిక్ అధికారులు విచారణ చేపట్టారు. ప్రమా

వేస్టటువండర్ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించిన దృశ్యం

హుస్నాబాద్‌లో వేస్టటువండర్ పోటీలు

హుస్నాబాద్, సెప్టెంబరు 21,ప్రభాతవార్త : చెత్తనుండి ఉత్పత్తి అయ్యే నూతన వస్తువులను రూపొందించేందుకు గాను హుస్నాబాద్ పట్టణ పరిధిలోని ప్రజలకు ఒక పోటీని నిర్వహించి వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు తోడ్పాడుతామని హుస్నాబాద్ మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు.ఈ రోజు ఈ పోస్టర్ ఆవిష్కరణ సమయంలో మాట్లాతూ సిడిఎంఏ ఆదేశాల మేరకు స్వచ్ఛత హేసేవా కార్యక్రమంలో భాగంగా ఈ వేస్టటువండర్ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని ఆకుల రజిత విరించారు.ఈ కార్యక్రమంలో యువతీయువకులు,పాఠశాల చన్నారులు పాల్గొని తమ ప్రతిభ కనబర్చే సువర్ణావకాశమని అంటూ ఈ పోటీల్లో అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమానిన విజయవంతం చేయాలని ఆకుల రజితవెంకన్న విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీని వాసరెడ్డి, కౌన్సిలర్లు గోవిందు రవి,మ్యాదరబోయిన శ్రీను, కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి,కమిషనర్ ఎం ఆర్ రాజశేఖర్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధుల చేష్టలకు ఎంపిడివో లాంగ్‌లీవ్!?

హుస్నాబాద్, సెప్టెంబరు21,ప్రభాతవార్త: హుస్నాబాద్ మండల పరిషత్ ప్రజాప్రతినిధుల తీరుతో మనస్థాపం చెందన ఎంపిడివో కుమారస్వామి దీర్ఘకాలిక సెలవుపెట్టి వెళ్ళినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఒక పాలనాధికారిగా తన బాధ్యలతకు అనుగుణంగా విధులు నిర్వర్తిస్తుండగా ప్రజాప్రతినిధులు కట్టడి చేయానుకోవడం అలాగే పనులు సక్రమంగా చేయకున్నా వాటి బిల్లులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్న కారణంగా కుమారస్వామి సెలవుపెట్టినట్లు సమాచారం.ప్రజాప్రతినిధు లైన ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంఇటిసిలకు అనుగుణంగానే వారికి తోడుగా అండగా నిలుస్తున్న ఎంపిపి లకావత్ మానసకూడా ఎంపిడి వోపై తీవ్ర ఒత్తిళ్ళకు గురిచేసినట్లు సమాచారం.కుమారస్వామికి హుస్నా బాద్ మండల పరిధిలో ఉపాధిహామీపనుల విషయంలో మంచి పేరుం ది. హుస్నాబాద్‌లో ఉదయం విధుల్లో మొదటగా ఆయా గ్రామాల్లో చేపట్టిన ఉపాధిపనులను పర్యవక్షించి మండల కార్యాలయానికి వచ్చేవా రు. మండలంలో కుమారస్వామి నిక్కచ్చిగా పని చేస్తున్న తీరుతో పాటు పర్యవేక్షణ నిర్వహించడం అతనిని ఇక్కడపని చేయకుండా చేసిందనే అపవాదు కూడా ఉంది.

విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

విద్యార్థులకు క్రీడ దుస్తులను పంపిణీ చేస్తున్న దృశ్యం

కొమురవెల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : కొమురవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుంచి జిల్లా స్థాయిలో అటల పోటీల్లో పాల్గొనే 20 మంది విద్యార్థులకు గురువారం క్రీడ దుస్తులను కొమురవెల్లి గ్రామ పంచాయతీ, జిల్లా పరిషత్ కొమురవెల్లి అనే లోగోతో ముద్రించి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సార్ల లత కిష్టయ్య, హెచ్ఎం, కార్యదర్శి లోకేష్‌రెడ్డి, ఉప సర్పంచ్ కొండ శ్రీధర్, మంకాల సతీష్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు క్రీడ దుస్తులను అందించడానికి తన వంతు సహకారం అందించిన సర్పంచ్ తదితరులకు పాఠశాల పక్షన కృతజ్ఞతలు తెలిపారు.

ఆత్మహత్యలు పరిష్కారం కాదు

-వేణు కుటుంబానికి అండగా ఉంటాం

-టియూడబ్ల్యూజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్‌అలీ

వేణు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న విరాహత్‌అలీ

గజ్వేల్, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త): ప్రతి మనిషికి సమస్యలు అనేవి సహజమేనని, మనోధైర్యంతో వాటిని పరిష్కరించుకోవాలి తప్ప ఆత్మహత్యలు మార్గం కాదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి విరాహత్‌అలీ పేర్కొన్నారు. ఇటీవల గజ్వేల్ పట్టణంలో జర్నలిస్టు వేణుమాధవ్ అప్పుల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకోగా అతని కుటుంబాన్ని గురువారం విరాహత్‌అలీ పరామర్శించి రూ.లక్షా 9వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ జర్నలిస్టు అకాల మృతిని జీర్ణించుకోలేకపోతున్నట్లు తెలిపారు. వేణు కుటుంబానికి తమ సంఘం అండగా నిలబడి అన్ని విధాలా చేయూతనిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షుడు కె.రంగాచారి, జిల్లా ఉపాధ్యక్షుడు జగదీశ్వర్, జిల్లా కార్యదర్శి కృష్ణ, గజ్వేల్ జర్నలిస్టు కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్నెల్లి సురేందర్, కె.మధుసూదన్‌రెడ్డి, జమీల్, కిరణ్, లక్ష్మినారాయణ, కాటు సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సామాజిక తనిఖీ ప్రజా వేదిక : ఎంపీడీవో

కొల్చారం, సెప్టెంబర్21 ప్రభాతవార్త: కొల్చారం మండలంలో 13వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక ఈ నెల 22న (శుక్రవారం) ఉదయం 10.00 గంటలకు మండల క్లాంప్లెక్స్‌లో నిర్వహిం చనున్నట్లు ఎంపీడీవో గణేష్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలి పారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వా రా కొల్చారం మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల్లో 01-07-2021 నుండి 31-03-2023 వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై 13-09-2023 నుండి 21-09-2023 వరకు సామాజికి తనిఖీ, ప్రత్యేక బృందాల ద్వారా నిర్వహించబడుతుం దన్నారు. దీనిపై తుది నివేదిక సమర్పించుటకు ప్రజావేదిక కార్యక్ర మం ఉదయం 10.00 గంటలకు ఉపాధి హామీ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త): జగదేవ్‌పూర్ మండలకేంద్రానికి చెందిన రాగుల సాయికుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న చాట్లపల్లి సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఇక్బాల్‌లు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా రూ.20వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్, మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బింగి మల్లేశం, బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి చెక్కల పరమేశ్వర్ ముదిరాజ్, యువకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ టయోటా డ్రీమ్ కార్‌ఆర్ట్ కాంటెస్ట్ విజేత శృతిమనోజ్ఞ వేమూరి

టయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రతిష్టాత్మకమైన 16వ గ్లోబల్ టయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట్ విజేతలలో ఒకరిగా విశాఖపట్నంకు చెందిన యువ కళాకారిణి కుమారి శృతి మనోజ్ఞ వేమూరిని సత్కరించారు. 90 దేశాలు మరియు ప్రాంతాల నుంచి 780,000 మంది పాల్గొన్న ఈ పోటీలో టొయోటా టైమ్ ట్రాన్సిటర్ పేరుతో శృతిగీసిన చిత్రం ప్రత్యేకంగా నిలిచింది.

ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ తదితరులు

ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త: మంత్రి హరీష్‌రావు కృషి సీఆర్‌యూడీ సంస్థ సహకారంతో సిద్దిపేట పట్టణంలో 18 నుంచి 40 యేండ్ల మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అర్హత కలిగిన ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని పట్టణ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజుల రాజనర్సు అన్నారు. మంత్రి తన్నీరు హరీష్‌రావు అదేశాల మేరకు గురువారం పట్టణ మున్సిపల్ పరిధిలోని 2, 31వ వార్డులో కమీషనర్ సంపత్‌కుమార్, వైస్ చైర్మన్ కనకరాజుతో కలిసి ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. మహిళల కోసం మంత్రి హరీష్‌రావు ఎన్నో గొప్ప గొప్ప కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని తెలిపారు. నెల రోజులు కష్టపడితే ఉపాధి మార్గం లభిస్తుందన్నారు. శిక్షణ అనంతరం ఉచితంగా కుట్టు మిషన్లు అందించడం జరుగుతుందన్నారు. మహిళల ఆరోగ్య కోసం ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమాలలో కౌన్సిలర్లు నాయిని చంద్రం, బిఆర్ఎస్ నాయకులు రాజు, నర్సింలు, మెప్మా సిబ్బంది రమ్య, జ్యోతి, సిఆర్‌యూడీ సంస్థ ప్రతినిధి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపిలో చేరిన వివిధ పార్టీల నాయకులు

ఎమ్మెల్యే సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకుంటున్న దృశ్యం

మిరుదొడ్డి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : అక్బర్‌పేట-భూంపల్లి మండలం రుద్రారం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు పడాల సతీష్, నర్సుగారి స్వామి, పడాల కర్ణాకర్ తదితరులు గురువారం దుబ్బాక పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో మల్లన్నగారి బిక్షపతి పిలుపు మేరకు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే రఘునందన్‌రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఎన్నో యేండ్లుగా అభివృద్ధిలో వెనకబడ్డ దుబ్బాక ప్రాంతం రఘునందన్‌రావు ప్రత్యేక కృషితో ఇప్పుడిప్పుడే అభివృద్ధి జరుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో రఘునందన్‌రావును రెండో సారి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో నవీన్‌రావు, జూల శ్రీకాంత్, వంజరి శ్రీకాంత్, పడాల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆరోగ్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు

విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు మంత్రి తన్నీరు హరీష్‌రావు అదేశాల మేరకు ఉచిత అరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు అన్నారు. గురువారం అయన మంత్రి క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈనెల 23 నుంచి అరోగ్య పరీక్షల కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు, కుటుంబీకులకు మెడికల్ క్యాంపు నిర్వహించి అరోగ్య పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. ఉచిత అరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 23న హుస్నాబాద్ డివిజన్‌లోని కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాల అవరణలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 24న సిద్దిపేట డివిజన్‌లోని అంబిటేస్ పాఠశాలలో, 28న దుబ్బాక డివిజన్‌లోని మిరుదొడ్డి బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాల, 30న చేర్యాల డివిజన్‌లోకి వికాస్ గ్రామర్ స్కూల్ అవరణలో ఉచిత అరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 1న గజ్వేల్ సాయి జీడీఆర్ హై స్కూల్ అవరణలో మెడికల్ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తిరిగి అక్టోబర్ 13న సిద్దిపేట పట్టణంలోని మెరీడియన్ పాఠశాలలో అవరణలో జరుగుతుందన్నారు. సమావేశంలో మంత్రి ఓఎస్‌డి బాల్‌రాజు, డిఅండ్ఎంహెచ్ఓ కాశీనాథ్, జిల్లా ట్రస్మ్ అధ్యక్షులు సోమేశ్వర్‌రెడ్డి, కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి కుంట రాజు, మోహన్‌కుమార్, రవి, భాస్కర్‌రెడ్డి, రవి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎంపిపి, జెడ్‌పిటిసి

మర్కుక్, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త): ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సిఎం కెసిఆర్ పనిచేస్తున్నారని ఎంపిపి పాండుగౌడ్ అన్నారు. మండల పరిధిలోని ఇప్పలగూడెం గ్రామానికి చెందిన ఎస్.కొండల్‌రెడ్డి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు సహకారంతో రూ.50వేల సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. ఈ చెక్కును గురువారం ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ ప్రసన్న సుధాకర్‌రెడ్డిలు లబ్ధిదారునికి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం సహాయనిధి ద్వారా నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.

నిరుపేదలకు అండగా నిలుస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

మర్కుక్, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త): మర్కుక్ మండల పరిధిలో నిరుపేద కుటుంబాలకు ఎలాంటి ఆపద కలిగినా మండల రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్‌రెడ్డి తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలుస్తున్నారు. మర్కుక్ మండలకేంద్రానికి చెందిన సుర్వి విజయ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా ఈ విషయం తెలుసుకున్న చంద్రశేఖర్‌రెడ్డి గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట నాయకులు సుర్వి బాలకృష్ణ, శ్రీనివాస్‌గౌడ్, నాగరాజు, రమేష్, ఆంజనేయులు, నవీన్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎంపిటిసి

ఇదిలా వుండగా సుర్వి విజయ అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందిన విషయం తెలుసుకున్న మర్కుక్ మాజీ ఎంపిటిసి గీతా రాంరెడ్డి గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ప్రస్తుత మర్కుక్ ఎంపిటిసి చైతన్య శంకర్‌రెడ్డి సైతం రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. వారితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనం తోలిన వ్యక్తికి జైలు శిక్ష

జహీరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: మద్యం సేవించి వాహనాన్ని తోలిన వ్యక్తికి న్యాయమూర్తి రెండు రోజులు జైలు శిక్షను విధించినట్లు చిరాగ్‌పల్లి ఎస్ఐ నరేష్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం... మొగుడంపల్లి మండలం మన్నాపేర్ గ్రామానికి చెందిన విజయ్ వృత్తి రీత్య డ్రైవర్ అన్నారు. విజయ్ మద్యం సేవించి వాహనాన్ని తోలుతుండగా మన్నాపూర్ వద్ద నిర్వహించిన డ్రంక్ ఆండ్ డ్రైవ్‌లో విజయ్ పట్టుబడగా కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రెండు రోజుల జైలు శిక్షతో పాటు 2వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పినట్లు ఎస్ఐ వివరించారు.



నిరసన ఉపావాస దీక్షలో పాల్గొన్న బిజెపి నాయకులు

సమస్యలు పరిష్కరించాలని బిజెపి ఉపావాస దీక్ష

సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో తాము చేసిన హామీలను అమలు చేయాలని, సంగారెడ్డి పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నాయకులు గురువారం 24 గంటల ఉపావాస దీక్షకు పూనుకున్నారు. పట్టణంలోని నటరాజ్ థియేటర్ వద్ద ఏర్పాటు చేసిన నిరసన దీక్షలో బిజెపి అసెంబ్లి ఇంచార్జి రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే మాట్లాడుతూ పేదలకు ఇండ్ల పట్టాలిచ్చినా పొజీషన్ చూపించలేదని విచారం వ్యక్తం చేశారు. దళిత బంధు, డబుల్ బెడ్‌రూం, గృహలక్ష్మి పథకం, డ్వాక్రా మహిళల రుణమాఫి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డి పట్టణంలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించేందుకు డంప్ యార్డు సమస్యను పరిష్కరించాలన్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు అభివృద్ధిపై దృష్టి సారించకుండా రాజకీయ లబ్దికోసం రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే జగ్గారెడ్డి 40వేల ప్లాట్లను అందిస్తానని పట్టాలను అందించి పొజీషన్ చూపకుండా పేదలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ అసెంబ్లి కన్వీనర్ పోచారం రాములు, సంగారెడ్డి బిజెపి కౌన్సిలర్లు మందుల నాగరాజు, కసిని వాసు, దోమల విజయ్‌కుమార్, పవన్ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్, మాణిక్‌రావు, గురునాథ్, రాజు, వెంకట నర్సింహారెడ్డి,ఎల్లన్న, ప్రశాంత్, ప్రభాకర్, ఆంజనేయులు, పుల్లం గారు సురేందర్ , పాపయ్య, శ్రీనివాస్ రాయకోటి రాములు, అరవింద్, సుధాకర్, లింగమూర్తి, సూర్య నాయక్, అనిత, మీనా గౌడ్, సత్య, రాము, బిక్షపతి, సందీప్, రాకేష్, రణదీర్‌రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయాల వద్ద రాజకీయాలు మానుకోండి

-భజరంగ్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు శివరాములు

ఏడుపాయల వద్ద విలేఖరులతో మాట్లాడుతున్న శివరాములు

పాపన్నపేట, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన ఏడుపాలయ వనదుర్గా భవాని మాత ఆలయం వద్ద రాజకీయాలు, వ్యాపారాలు చేయడం మానుకోవాలని, భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం రాజకీయ నాయకులపై ఉందని భజరంగ్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు శివరాములు అన్నారు. గురువారం దుర్గమ్మను దర్శించుకున్న సందర్భంగా ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో శివరాములు మాట్లాడుతూ దేవుడిపై విశ్వాసం లేని వ్యక్తులతో హలాలన నిర్వహించి సంస్కృతి సంప్రదాయాలను దెబ్బ తీస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ఆలయ బంగారం, వెండి తరలింపు సంఘటనపై నామమాత్రపు విచారణ నిర్వహించి అధికారులను తూతూ మంత్రంగా చర్యలు తీసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధర్మాన్ని కాపాడాల్సిన ఆలయ ఇఒ, చైర్మన్‌లు దుర్మార్గులకు కొమ్ము కాస్తున్నారని విచారం వ్యక్త చేశారు.విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, విభాగ్ సంఘటన కార్యదర్శి పుట్టి మల్లేశం, నాయకులు రామచంద్రరావు, సత్యనారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ముదిరాజ్ సంఘం కార్యవర్గం

ఎమ్మెల్యే మాణిక్‌రావును కలిసిన ముదిరాజ్ సంఘం కార్యవర్గం

జహీరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: జహీరాబాద్ తాలుకా ముదిరాజ్ మహాసభ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా నాయకిని మదు సుధాకర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా రాములు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా మాత్రి లక్ష్మణ్. జహీరాబాద్ మండల అధ్యక్షులుగా గీరిబోని రవి ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా సంగమేశ్ బూచినెల్లి, కోహీర్ మండల అధ్యక్షులుగా పెడ్డతోట రమేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా బోయిన శంకర్, ప్రధాన కార్యదర్శిగా పిలిపురం గోపాల్, తాలుకా కార్యవర్గ సభ్యులుగా దిడిగి రాము, చెంగల్ గోపాల్, పాండు, జహీరాబాద్ తాలుకా భవన నిర్మాణ కమిటి అధ్యక్షులుగా సత్యం ముదిరాజ్‌లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటి బాధ్యులు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావును, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, రాష్ట్ర బెవరేజ్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ దేవి ప్రసాద్‌లను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పెంటారెడ్డి, గుండప్ప, విజయ్‌కుమార్, సయ్యద్ మోహియోద్దిన్, నర్సింలు యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, తంజీమ్, శ్రీకాంత్‌రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రంగ అరుణ్ కుమార్, ఎజాజ్ బాబ, హంజా తదితరులు పాల్గొన్నారు.

డిల్లీలోబిజెపి నేత సునిల్ బన్సల్ ను కలిసిన సింగాయిపల్లి గోపి

నర్సాపూర్, సెప్టెంబర్ 21.ప్రభాతవార్త: ఢిల్లీలోని భారతీయ జనత పార్టీ జాతీయ పార్టీ కార్యాలయం జాతీయ ప్రధాన కార్యదర్శి సునిల్ బన్సల్ ను.జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపి బండి సంజయ్ ను గురువారం బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సాపూర్ ఇంచార్జీ సింగాయిపల్లి గోపి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా బిజెపి పార్టీ అగ్రనేతలతో పలు విషయాలను చర్చించడం జరిగిందని తెలిసింది.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీరాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సాపూర్ ఇంచార్జీ సింగాయిపల్లి గోపి తో పాటు పలువురు బిజెపి నాయకులు ఉన్నారు.

జాతీయ రహదారిపై బైఠాయించిన కాంగ్రెస్ నాయకులు

అల్లాదుర్గంలో కాంగ్రెస్ నాయకులు ధర్నా

ఎంపిపిని అరెస్ట్ చేయాలని డిమాండ్

అల్లాదుర్గం ,సెప్టెంబరు 21, ప్రభాతవార్త: అల్లాదుర్గంలో గురువారం కాంగ్రెస్ నాయకులు 161 జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్యగా పని చేస్తున్న జర్నలిస్టు వీరేంధర్‌పై ఎంపిపి అధ్యక్షులు అనిల్‌రెడ్డి దాడి చేయాటాన్ని వారు ఖండించారు. దోర అధికార మధంతో జర్నలిస్టుపై దాడి చేయటం సరి కాదన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎంపిపిని భర్తరఫ్ చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నించే గొంతు లను అణచి వేయాలని చూస్తున్నారని, తెలంగాణలో ప్రజల పాలన కాకుండా దొరల గడిల పాలన కొనసాగుతుందన్నారు. ప్రభుత్వానికి, ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌కు వ్యతిరేఖంగా నినాధాలు చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ వహించి దాడికి పాల్పడిన ఎంపిపిపై తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం తహాశీల్ధార్ సతీష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అందోల్ నియోజక వర్గయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేశం, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధక్షులు బలరాం, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధక్షులు అభిలాష్‌రెడ్డి, సంగారెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి విన య్‌గౌడ్, మండల నాయకులు కుర్మ మహేష్, దత్తురెడ్డి బలకి షన్, నర్సింహ్మారెడ్డి, సదానంధం అంజగౌడ్,బేతయ్య, శ్రీనివాస్, మధర్, జైపాల్, మల్లయ్య, శ్రీను, నాగయ్య, కిష్టయ్య, పాపయ్య, సాయిలు, తదితరులున్నారు.

నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో భారీ నిరసన ర్యాలీ

అల్లాదుర్గం,సెప్టెంబరు 21, ప్రభాతవార్త: అల్లాదుర్గం జర్నలిస్టు వీరేంధర్‌పై దాడి చేసిన అధికార పార్టీ ఎంపిపి అధ్యక్షులపై చర్య తీసుకోవాలని టియుడబ్ల్యుజె, (ఐజెయు) జిల్లా అధ్యక్షులు శంకర్‌దయళ్‌చారి డిమాండ్ చేశారు. హోరువానలో జోరుగా జర్నలిస్టులు అల్లాదుర్గం ఐబి నుండి తహాశీల్ధార్ కార్యాలయం వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. రహాదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం తహాశీల్ధార్ సతీష్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ,సీనియర్ నాయకులతో పాటు తదితరులున్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు రేయిన్ కోట్‌లు పంపిణీ

పారిశుద్ధ్య కార్మికులకు రేయిన్ కోట్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్21 ప్రభాతవార్త: వర్షాకాలం దృష్ట్యా పారిశుద్ధ్య కార్మికుల అవస్థలను దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ్య కార్మికులకు రేయిన్ కోట్‌లను మున్సిపల్ చైర్మన్ చంద్రప్రాల్ గురువారం పంపిణీ

వినాయకుడిని దర్శించుకుంటున్న కార్పోరేటర్ సింధు దంపతులు

లంబోదరుడిని దర్శించుకున్న కార్పోరేటర్ దంపతులు

రామచంద్రాపురం, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల్లో కొలువుదీరిన గజాననుడిని కార్పోరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి దర్శించుకున్నారు. ఫెన్సింగ్ ఏరియాలో కొండల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కార్పోరేటర్ దంపతులు పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. అంతకు ముందు మండపంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా కార్పోరేటర్ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే మాణిక్‌రావు

ఎల్ఓసిని అందజేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

న్యాల్‌కల్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: మండలంలోని గంగ్వార్ గ్రామానికి చెందిన ఎన్ శామప్ప అనారోగ్యంతో అవస్థలు పడుతున్నట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు మెరుగైన చికిత్స అందుకునేందుకు 2లక్షల 50వేల రూపాయల ఎల్ఓసి చెక్కును గురువారం అందచేశారు. జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు బాధిత కుటుంబ సభ్యులకు రెండున్నర లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేశారు. చెక్కును అందుకున్న శామప్ప కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి, అందుకు సహకరించిన ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

23న జిల్లా పరిషత్ సమావేశం

సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: ఈ నెల 23వ తారీఖున జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 23న ఉదయం 11 గంటలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించే సమావేశానికి సభ్యులు సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించి పూర్తి వివరాలతో సమావేశానికి విధిగా హాజరు కావాలని సీఈఓ ఎల్లయ్య సూచించారు.

ములుగులో కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

కొండ లక్ష్మణ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నీరజ ప్రభాకర్

ములుగు, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త): స్వాతంత్ర్య సమరయోధుడు మరియు తెలంగాణ ఉద్యమ యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతిని గురువారం ములుగులోని కొండ లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ బి.నీరజా ప్రభాకర్ కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ చేసిన త్యాగాలు, సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధికారులు డాక్టర్ ఎ.కిరణ్‌కుమార్, డాక్టర్ డి.విజయ, డాక్టర్ ఎం.రాజశేఖర్, డాక్టర్ నటరాజన్, శ్రీనివాసన్, బి.నాగేశ్వరరెడ్డితో పాటు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఒకేషనల్ ఉపాధ్యాయులకు 30 శాతం పిఆర్సి అమలు

నాగల్‌గిద్ద, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: మోడల్ స్కూల్‌లో ఒకేషనల్ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న టీచర్లకు 30శాతం పిఆర్సి అమలు చేసేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపినట్లు ఒకేషనల్ టీచర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంజమ్ శివకుమార్ పేర్కొన్నారు. పిఆర్సి అమలుకు సహకరించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కమలాకర్ రావు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పిఎంటిఏ రాష్ట్ర అధ్య క్షులు జగదీష్‌లకు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బుగుడాల ఆశన్న, టిఎస్ఎంఎస్ మోర్గి ప్రిన్సిపాల్ రమేష్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

చాణక్య అవార్డు అందుకున్న పిఆర్ఓ మిథాలి

సంగారెడ్డి మున్సిపాలిటి సెప్టెంబరు 21,ప్రభాతవార్త: సంగారెడ్డి సమీపంలోని ఐఐటిహైదరాబాద్‌లో పిఆర్ఓగా విధులు నిర్వహిస్తున్న విథాలి ప్రతిష్టాత్మకమైన చాణక్య అవార్డును అందుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉనికి ఉన్న ప్రఖ్యాత ప్రోఫోషనల్‌బాడి పబ్లిక్‌రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(పిఆర్‌సిఐ) ద్వారా ఈఆవార్డును అందుకున్నారు. గురువారం న్యూఢిల్లీలోని సివిల్ సర్వీసెస్ ఆఫీసర్స్ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన 17వ గ్లోబల్ కమ్యూనికేషన్ కాన్‌క్లేవ్‌లో డిఫెన్స్ పార్లమెంటరీ కమిటి గౌరవఅధ్యక్షులు జుయల్ ఓరమ్ మిథాలికి అవార్డు అందజేశారు.అమే ఈఅవార్డును అందుకోవడం రెండవసారి. మిథాలి చాణక్యఅవార్డు అందుకోవడం పట్ల ఐఐటిహైదరాబాద్ డైరెక్టర్ బిఎస్ మూర్తి హర్షం వ్యక్తచేశారు.

వినాయక మండపాల వద్ద అన్నదానం

పాపన్నపేట, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: మండల కేంద్రమైన పాపన్నపేటలో నెహ్రూ చౌరస్తాలో నవ యువసేన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లంబోదరుడి మండపానికి చేరుకున్న భక్తులోస్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రసాదం(అన్నదానం) స్వీకరించారు. యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర ఆసుపత్రికి చెందిన డాక్టర్ సాయి చైతన్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలకు యువజన సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.

మృతురాలి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

మర్కుక్, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త): మర్కుక్ గ్రామానికి చెందిన సుర్వి విజయ అనారోగ్యం కారణంగా మృతిచెందారు. విషయం తెలుసుకున్న సర్పంచ్‌భాస్కర్ మృతురాలి కుటుంబాన్ని పరా మర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. గ్రామంలో ఎవరికి ఎలాంటి ఆపద ఉన్నా వారికి అండగా ఉంటామని సర్పంచ్ భాస్కర్ తెలిపారు. ఆయనతో నాయకులు ఆంజనేయులు, శ్రీనివాస్, రవి, నవీన్, రాజు తదితరులు ఉన్నారు.

విద్యకోసం మహీంద్రా సారథి అభియాన్ స్కాలర్‌షిప్

ఈ డ్రైవర్స్ దినోత్సవాన మహీంద్రాగ్రూప్‌లో భాగమైన మహీంద్రా ట్రక్ అండ్ బస్ డివిజన్ ట్రక్ డ్రైవర్ల కుమార్తెలకు మహీంద్రా సారథి అభియాన్ ద్వారా స్కాలర్‌షిప్‌లను ప్రధానం చేయనుంది. ప్రాజెక్ట్ మహీంద్రా సారథి అభియాన్ ఉన్నత విద్య కోసం వారి హక్కుకు మద్దతు ఇవ్వడం ద్వారా ఈ బాలికల జీవితాలను మార్చడానికి చిన్న సహకారం అందించడానికి కట్టుబడిఉంది.ఎంపికైన అభ్యర్థులకు రూ.10,000 స్కాలర్‌షిప్‌తోపాటు వారి విజయానికి గుర్తింపుగా ధృవీకరణ పత్రంతో సత్కరిస్తుంది.

బిఆర్ఎస్ హయాంలోనే పల్లెల్లో ప్రగతి

జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి

చౌటకూరు, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పల్లెలు ప్రగతితో ముందుకు సాగుతున్నాయని జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌లు అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు చైర్మన్, ఎమ్మెల్యేలు భూమి పూజలు చేసి పనులకు శ్రీకారం చుట్టారు. సందర్భంగా చైర్మన్, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ గుంతల మయంగా రోడ్లను దశల వారిగా సిమెంట్, బీటి రోడ్లుగా మార్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. జిల్లా పరిషత్ నిధులతో పాటు ఎమ్మెల్యే నిధులతో గ్రామాలు అభివృద్ధితో రూపు రేఖలు మారిపోయాయన్నారు. స్థానిక సంస్థలకు అందుబాటులో ఉన్న నిధులతో గ్రామాల్లో మురుగు కాల్వలు, రోడ్లు, విద్యుత్, తాగునీటి సరపరా లాంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని శివంపేట, వెంకటకిష్టాపూర్, తాడ్దాని పల్లి గ్రామాలకు పలు అభివృద్ధి పనుల కోసం 80లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు వారు వివరించారు. శివంపేటలో వడ్డెర కాలనీలో సీసీ రోడ్డు, కమ్యూనిటీ భవనం, కురుమ భవనం, ఎస్సీ కమ్యూనిటీ భవనాల ప్రహరి గోడ నిర్మాణానికి 35 లక్షలు, వెంకట కిష్టాపూర్‌లో సీసీ రోడ్లకు 25 లక్షలు, తాడ్దానిపల్లిలో ఎంజీ ఎన్ఆర్ఈజిఎస్‌లో 20లక్షల నూతన పంచాయితీ భవన నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమాలు నిర్వ హించామన్నారు. అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స అందుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న బిఆర్ఎస్ నేత ఎల్ వీరారెడ్డిని ఎమ్మె ల్యే చంటి క్రాంతి కిరణ్ పరామర్శించారు. కార్యక్రమం లో ఎంపిపి అధ్యక్షురాలు పట్లోళ్ల చైతన్య విజయ భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు గాజజుల వీరేందర్, సొసైటీ వైస్ చైర్మన్ పట్లోళ్ల ప్రభాకర్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు అలీం, బిఆర్ఎస్ నాయకులు నాగులపల్లి శ్రీహరి, దేవుని గోపాల్, మిర్యాల రాములు, అశోక్, సంతోష్, ఏర్పుల రాజేందర్, చంద్రయ్య, ప్రభు లింగం గౌడ్, తుంగె ఆనంతి, మల్లేశం పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్న జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేల దృశ్యం

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నరోత్తం

అభివృద్ధికి ఆమడ దూరంలో మండలం

-సమస్యలు పరిష్కరించాలని సభ్యుల డిమాండ్

-ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నరోత్తంకు సన్మానం

న్యాల్‌కల్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారని మండల సభ్యులు విచారం వ్యక్తం చేశారు. గురువారం ఎంపిపి అధ్యక్షులు అంజమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబందించిన వివరాలను సభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా మెటల్‌కుంట సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి పాటర్ రాజు మాట్లాడుతూ ప్రజలకు కార్పోరేట్ వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించినా చికిత్స కోసం మండల ప్రజలు జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి వెళితే సిబ్బంది చులకన చేసి మాట్లాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో విద్యుత్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని దుస్థితి దాపురించిందని సభ్యులు విద్యుత్ ఏఈ అర్జున్ దృష్టికి తెచ్చారు. ఆయా గ్రామాల్లోని రోడ్డు బురదమయంగా మారాయని, కంకర తేలి ప్రయాణానికి సంకటంగా మారిన రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షులు గౌసోద్దిన్, ఎంపిఓ సురేష్, ఇన్‌చార్జి తహసీల్దార్ రాజిరెడ్డి, ఎంఈఓ మారుఇ రాథోడ్, ఆయా శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎంపిపిపై చర్యలకు జర్నలిస్టుల డిమాండ్

-తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన విలేఖరులు

న్యాల్‌కల్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: జిల్లాలోని అల్లాదుర్గం మండల విలేఖరి వీరేందర్‌పై దాడి చేసిన ఎంపిపి అధ్యక్షులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల వలేఖరులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని రెవిన్యూ కార్యాలయంలో ఇంచార్జి తహసీల్దార్ రాజిరెడ్డికి విలేఖరులు వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా మండల విలేఖరులు మాట్లాడుతూ విలేఖరుల రాసిన వార్తలు తప్పయితే ఖండనలు ఇవ్వాలని, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని కాని భౌతికంగా దాడులు చేస్తే ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసినట్లు కాదా అని ప్రశ్నించారు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు చట్టాన్ని ఉల్లంగిస్తే ఎలా అని మండిపడ్డారు. విలేఖరిపై దాడి చేసిన ఎంపిపిపై కఠిన చర్యలు తీసుకోవాలని విలేఖరులు డిమాండ్ చేశారు.

గొప్ప గాంధేయవాది కొండా లక్ష్మణ్ బాపూజీ

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పటాన్చెరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : తొలి, మలిదశ ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప గాంధేయవాది కొండా లక్ష్మణ్ బాపూజీ అని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి కొనయాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని బాపూజీ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మూడు తరాలపాటు అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. జాతికి వారు చేసిన సేవలను భవిష్యత్తు తరాలకు అందించాలన్న సమన్నత లక్ష్యంతో పటాన్చెరులో ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన అదృష్టం తనకు దక్కిందన్నారు. బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మెన్ ప్రభాకర్, ఏఎంసీ చైర్మెన్ విజయ్‌కుమార్, కార్పోరేటర్ మెట్టుకుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ అశోక్, పద్మశాలి సంఘం చైర్మెన్ రాజమల్లయ్య, అధ్యక్షులు రమేష్, రఘురాములు, సోమ శ్రీను, పట్టణ నాయకులు, కార్యకర్తలు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

కాటన్ మార్కెట్ పనులను పర్యవేక్షించిన ఏఎంసి చైర్మన్

గజ్వేల్, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త): గజ్వేల్ పట్టణంలోని ఔటర్ రింగ్‌రోడ్డు పక్కన ప్రభుత్వం నూతనంగా నిర్మిస్తున్న పత్తి మార్కెట్ పనులను గురువారం గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు చేతులమీదుగా కాటన్ మార్కెట్ ప్రారంభించడానికి త్వరితగతిన పనులు పూర్తి చేస్తున్నారన్నారు. సిఎం కెసిఆర్ రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని రైతుల అవసరాలకనుగుణంగా పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పండించే పత్తి దేశంలోకెల్లా అత్యంత నాణ్యమైనదిగా గుర్తింపు ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పత్తికి మంచి మార్కెట్ రావడానికి అవసరమైన చర్యలు తీసుకుందని, రాష్ట్రం ఏర్పడక ముందు జిన్నింగ్ మిల్లుల సంఖ్య తక్కువగా ఉండేదని, వాటి సంఖ్య పెంచేలా చర్యలు తీసుకుంటుం దన్నారు. పత్తి పంట ఎక్కువగా పండే ప్రాంతాల్లో జిన్నింగ్ మిల్లుల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులు లాభసాటి పంటలను పండించే విధంగా తెలంగాణ రాష్ట్రంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆయన వెంట మార్కెట్ కార్యదర్శి జాన్‌వెస్లీ, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, రాజు తదితరులు ఉన్నారు.

మార్కెట్‌ను పరిశీలిస్తున్న మాదాసు శ్రీనివాస్

భూ సమస్యల పరిష్కార కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మార్వో

భూ సమస్యలపై ప్రత్యేక కేంద్రం ఏర్పాటు : తహసీల్దార్

గుమ్మడిదల, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : గుమ్మడిదల మండల కేంద్రంలోని తాసిల్దార్ ఆవరణంలో భూమ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో గంగాభవాని మాట్లాడుతూ రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని ఆర్డివో ఆదేశాల ప్రకారం ప్రత్యేక సెల్ ఏర్పాట్లు జరిగిందని రైతులు మండలంలోని ఎవరికైనా భూ సమస్యలపై సందేశాలు ఉన్న పట్టాదారు పాస్‌బుక్‌లో తప్పు పడిన, సరిచేయుటకు ఈ కేంద్రం ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు. రైతులందరూ ఉపయోగించుకోవాలని సూచించారు.డిప్యూటీ ఎమ్మార్వో కర్ణాకర్‌రావు, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా బిల్లు ఆమోదం దేశానికే గర్వకారణ

గుమ్మడిదల, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : మహిళ రిజర్వేషన్ బిల్లు నారీ శక్తి వందన్ అధినియమ్ లోక్ సభలో ఆమోదం పొందడం పై మైత్రీ ఫౌండేషన్ చైర్మెన్ చెన్నంశెట్టి ఉదయకుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లుతో మహిళలు రాజకీయ రంగంలో ముందుటారని, దేశాభివృద్ధిలో తమవంతు పాత్రను పోషిస్తారని అతను తెలిపారు. మహిళా బిల్లు ఆమోదం దేశానికే గర్వకారణం అన్నారు. ఈ బిల్లును ఏఐఎంఐఎం వెతిరేకించడం చాలా బాధాకరం అని ఆ పార్టీ ఎప్పుడు మహిళ సాధికారిత కోరుకోదని మహిళలను వంటింటికే పరిమితం చేయాలని చూస్తందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా భారత ప్రధాని నరేంద్రమోదీకి మరియు మహిళ బిల్లుకు ఆమోదం తెలిపిన పార్లమెంటు సభ్యులందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

రెవెన్యూ డివిజన్ సాధనకు బహుజనులు ఏకం కావాలి

దీక్షలో కూర్చున్న బీఎస్పీ జిల్లా నాయకులు,కొమ్మూరి రాకేష్‌రెడ్డి

చేర్యాల, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం బహుజనులు ఏకమై రెవెన్యూ డివిజన్ సాధించేంతవరకు పోరాటం కొనసాగించాలని బీఎస్పీ జనగామ జిల్లా అధ్యక్షులు బస్వగల్ల సిద్దయ్య కోరారు. గురువారం జేఏసి ఆధ్వర్యంలో చేర్యాల పాత బస్టాండ్ వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 11వ రోజుకు చేరాయి. ఈ దీక్షలో బహుజన సమాజ పార్టీ బీఎస్పీ నాయకులు ధూళిమిట్ట మండల అధ్యక్షుడు గుండె ఉదయ్ కుమార్, చేర్యాల మండల కార్యదర్శి మెరుగు రమేష్, చేర్యాల పట్టణ అధ్యక్షుడు రామగళ్ళ శ్రావణ్, ముస్త్యాల రాజేష్, బస్వగల్ల నవీన్, కొండ్ర మల్లేష్, భూమిగారి మధుకర్, మల్లిగారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నా రు. సంఘీభావం తెలిపిన వారు సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి అందె అశోక్, జేఏసి మండల నాయకులు మిట్టపల్లి నారా యణరెడ్డి, కొంగరి వెంకటేమావో, బిజ్జ రాము, చంద శ్రీకాంత్ అంబటి అంజయ్య, మంద మల్లారెడ్డి, కురారం బాలనర్సయ్య, బండకింది అరుణ్‌కుమార్, కూరెళ్ళ యా దగిరి, కాశెట్టి ఆంజనేయులు, పచ్చిమడ్ల వెంకటయ్య, అంబాల రాములు, మ్యాక యాదయ్య తదితరులు ఉన్నారు.

సంఘీభావం తెలిపిన కొమ్మూరి కుమారుడు

చేర్యాల రిలే నిరాహార దీక్షలకు మాజీ ఎమ్మెల్యేకొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కుమారుడు కొమ్మూరి రాకేష్‌రెడ్డి గురువారం దీక్ష స్థలానికి చేరుకుని సంఘీభావం తెలిపారు. రెవెన్యూ డివిజన్ అయ్యేంత వరకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపార్లు.

చెరుకు రైతులకు బకాయి బిల్లుల పంపిణీ

జహీరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: జహీరాబాద్ మండలంలోని కొత్తూర్(బి) గ్రామంలోని ట్రైడెంట్ చక్కర కర్మాగారానికి చెరుకు తోలిన రైతులకు పడ్డ బిల్లు బకాయిలను గురువారం రైతుల బ్యాంకు ఖాతాలో క్రెడిట్ చేసినట్లు కర్మాగార యాజమానులు రాంనాథ్, కిజర్ యాపైలు తెలిపారు. రైతులకు 9 కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించాల్సి ఉండగా గురువారం 6 కోట్ల రూపాయలను రైతులకు చెల్లించినట్లు, మిగిలిన 3 కోట్ల రూపాయలను రైతులకు చేసిన హామి మేరకు గడువులోగా చెల్లిస్తామన్నారు. నవంబర్ 10 నుంచి కర్మాగారంలో చెరుకును గానుగా డించేందుకు తగు ఏర్పాట్లు ప్రారంభం అయ్యాయన్నారు. ఈ మారు చెరుకును సరఫరా చేసిన రైతులకు సకాలంలో బిల్లులను అందిస్తామన్నారు. రైతులు కర్మాగార అభ్యున్నతికి తమ వంతు సహకారం అందించాలన్నారు.

అభివృద్ధి పనులకు కార్పోరేటర్ భూమి పూజలు

రామచంద్రాపురం, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రజకులకు సంక్షేమ పథకాలు అందుకుంటున్నారని కార్పోరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ పేర్కొన్నారు. గురువారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో హిందూ స్మశాన వాటికలో ఏర్పాటు చేసిన దోబీఘాట్ చుట్టూ ప్రహారి గోడ పనులను కార్పోరేటర్ పుష్పనగేష్ పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంబించారు. స్మశాన వాటిలో ఏర్పాటు చేస్తున్న సుందరీకరణ పనుల్లో భాగంగా నిర్మించిన సిసి రోడ్డును కార్పోరేటర్ పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు సిఎం మల్లేష్, చాకలి నర్సింహా, మంగలి మాణయ్య, కిరణ్ గౌడ్, ప్రీతీ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, శేఖర్ గౌడ్, మంగలి ప్రభు, రవి, నర్సింహాగౌడ్, కుమార్, రవి, రాజక, నాయిబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్న కార్పోరేటర్ పుష్పనగేష్

సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

ఝరాసంగం, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యం రాచయ్యస్వామి అందచేశారు. సిగోదావరికి 3లక్షలు, జి శాంతమ్మకు 7వేలు, బి రమేష్‌కు 19వేల ఎల్ఓసి చెక్కులను అందించినట్లు రాచయ్యస్వామి పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎజాజ్ బాబ, ఆత్మ మకిటి డైరెక్టర్ సంగమేశ్వర్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణలో పాల్గొన్న పీఠాధిపతులు

ఝరాసంగం, సెప్టెంబరు 21, ప్రభాతవార్త: మధ్య ప్రదేశ్‌లోని ఓంకారేశ్వర్‌లో గురువారం నిర్వహించిన 108 అడుగుల శ్రీశ్రీ జగద్గురు ఆదిశంకరాచార్యుల విగ్రహావిష్కరణలో మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు 108 వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ (అప్పగారు), డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్‌లు పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు మేరకు ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరయినట్లు డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ పేర్కొన్నారు. ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు దత్తగిరి ఆశ్రమ వివరాలను వెల్లడించినట్లు పేర్కొన్నారు. ఓ మారూ ఆశ్రమాన్ని దర్శించుకోనున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు ఆశ్రమ పీఠాధిపతులు పేర్కొన్నారు.

గొల్ల కురుమలకు గొర్ల పంపిణీ

గొర్రెల పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ ఎంపీపీ

గుమ్మడిదల, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : గుమ్మడిదల మండల కేంద్రంలోని గొల్ల కురుమలకు ప్రభుత్వ పథకం లోని బాగంగా స్థానిక ఎంపీపీ సభ్య ప్రవీణ, జడ్పీటీసీ కుమార్‌గౌడ్ చేతుల మీదుగా అనంతరం గ్రామానికి 24 యూనిట్లు కునుకుంట గ్రామానికి ఆర్ యూనిట్లు మంజూరై వారి చేతుల మీదుగా పథకం లబ్దిదారులకు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కులవృత్తుల వారికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ముందుస్తుగా ఆలోచన చేసి జీవనోపాధి కల్పించడంలో దేశంలోనే